

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,8 జనవరి 2026

8 పేజీలు


## పోలవరం ప్రాజెక్ట్ పనులు పరిశీలించిన సిఎం చంద్రబాబు





**పోలవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్ లోని పలు విభాగాలలోపనులప్రగతిని పరిశీలించారు. బుధవారం ఉదయం పోలవరం చేరుకున్న ముఖ్యమంత్రి ముందుగా ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ వ్యూ పాయింట్‌నుండి పనుల ప్రగతిని పరిశీలించారు. జలవనరుల శాఖా మంత్రి డా.నిమ్మల రామానాయుడు,జలవనరులశాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు,ప్రాజెక్ట్‌సూపరింటెండెంట్ ఇంజనీర్ రెడ్డి రామచంద్రరావు, తదితరులు ముఖ్యమంత్రికి ప్రాజెక్ట్ పనుల ప్రగతిని వివరించారు.అనంతరం అప్పర్ కాఫర్ డాంచేరుకొని,అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

- తరువాయి 2లో..

## ఎమ్మెల్యే బాలరాజుకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** కేక్‌తినిపించి ముందుగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఈనెల 8వ తేదీన పోలవరం శాసనసభ్యులు బాలరాజు జన్మదిన కావడంతో బుధవారం పోలవరం ప్రాజెక్టుకు సందర్శనార్థం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిర్రి బాలరాజును ఆప్యాయంగా పలకరించి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పోలవరం ప్రాజెక్టుకు విచ్చేసిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే చిర్రిబాలరాజు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బాలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.










# 2 బ్రిడ్జిల అప్రోచ్ రోడ్లకు రూ.24 కోట్లు మంజూరు

- భీమవరంలోనే కలెక్టరేట్
- ఈ ఏడాదిలో టిడ్కో గృహాలు అందిస్తాం
- డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం,మేజర్‌న్యూస్:** 14 ఏళ్లపాటు నిరీక్షణకు తెరపడిందని,భీమవరం యనమదుర్రు కాలువపై నిర్మించిన రెండు బ్రిడ్జిలకు అప్రోచ్ రోడ్లకు వేసేందుకు రూ 24 కోట్ల 70 లక్షల నిధులు మంజూరు అయ్యాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడారు. ఈ అప్రోచ్ రోడ్ల పనులపై ఎన్నోసార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని, ఒక్క బ్రిడ్జికు మాత్రమే ప్రస్తుతం నిధులకు విడుదల చేస్తామని, త్వరలో చూద్దామని చెప్పేవారని, ఇప్పుడు రెండు బ్రిడ్జిలకు రూ 24 కోట్ల 70 లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు.భీమవరం గంగనమ్మ గుడి దగ్గర, గొల్లవాని తిప్ప దగ్గర ఉన్న బ్రిడ్జిలకు అప్రోచ్ రోడ్లకు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే తొకతిప్ప దగ్గర ఉన్న మూడో బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కోసం కృషి చేస్తానన్నారు. భీమవరం నియోజకవర్గంలో అన్ని రహదారులను సీసీ రోడ్లే వేయిస్తున్నామని, ఎక్కడా చూసిన సీసీ రోడ్లే కనిపిస్తాయని, డిఎన్నార్, రెస్ట్ హౌస్ రోడ్డు, సుంకర పద్దయ్య వీధి, టౌన్ హాల్ ఇలాఎన్నోరోడ్లను కేవలంసీసీరోడ్లే వేయిస్తున్నామ న్నారు. ఎన్నో ఏళ్ళుగా నిరీక్షస్తున్న టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు టిడ్కో గృహాలను ఈ ఏడాది అందిస్తామన్నారు.

– 475 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు –భీమవరం నియోజక వర్గంలో ఇప్పటి వరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 475 మందికి రూ 4 కోట్ల 10 లక్షలు అందించామని, 16348 మంది రైతుల నుంచి 1,26,960.84 మెట్రిక్ టన్నుల ధ్యానం కొనుగోలు చేసి వారి ఖాతాలోకి జామ చేయడం జరిగిందని, 489 మందికి కొత్త ఉజ్వల గ్యాస్ కనెక్షన్స్ అందించామని, రూ 2 కోట్లతో అగ్ని మాపక కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, 108 అంబులెన్స్ 2, 104 అంబులెన్స్ ను 3 ప్రారంభించుకున్నామన్నారు. నియోజకవర్గంలో 147 రేషన్ షాపులకుగాను 80,745 కార్డుదారులు 12,520.8 టన్నుల బియ్యం తీసుకుంటున్నారని అన్నారు. కలక్టరేట్ తరలిస్తారనే అపోహ వద్దని, భీమవరంలోనే కలెక్టర్ కార్యాలయం ఉంటుందని అన్నారు.

# విభజన చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో ఎంపీ,ఎమ్మెల్యే సీట్లు పెంచాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం,పాలనా సౌలభ్యం కోసం,ప్రజలకు జిల్లా ముఖ్య కేంద్రాలు చేరువుగా ఉండేందుకు, చేపట్టిన జిల్లాల పునర్విభజనను స్వాగతిస్తున్నట్టు అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పొలిమేర హరికృష్ణ పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అదే క్రమంలో ఏపీ పునర్విభజన చట్ట ప్రకారం అసెంబ్లీ సీట్లు పెంపునకు కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నట్లు అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ హరికృష్ణ చెప్పారు.అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుక ఏలూరులోని ఒక ప్రైవేట్ హోటల్లో జరిగింది. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ ఏపీ పునర్విభజన చట్ట ప్రకారం తెలుగు రాష్ట్రాలలో ప్రతి పార్లమెంటు స్థానానికి రెండు అసెంబ్లీ సీట్లు చొప్పున, ఏపీలో 50, తెలంగాణలో 34 సీట్లు పెరగాల్సి ఉందన్నారు, నాటి ఎన్నికల ప్రధాన అధికారిబన్వర్లాల్ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయడశీ కూడా జరిగిందని,కానీ వివిధ కారణాల వలన జరగకపోవ డం దురదృష్టకరమన్నారు. దేశవ్యాప్తంగా జరిగే నియోజవర్గాల పునర్విభజనతో సంబంధం లేదని, ఏపీ చట్టంలో పేర్కొనబడిన విధంగా తెలుగు రాష్ట్రాలకు అసెంబ్లీ సీట్లు పెంచాల్సి ఉంద`ని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ దళిత నాయకులు పలివెల చంటి, సమితి నాయకులు ఉండి నాగేశ్వరరావు పెనమలూరు రామారావు, ఉప్పులూరి యువరాజ, దేవదాసు, బెంజిమెన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం








**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలనలో భాగంగా బుధవారం హెలికాప్టర్ లో పోలవరం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా.నిమ్మల రామానాయుడు, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పుష్పగుచ్చాలతో ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్,జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యే లు పత్సమట్ల ధర్మరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు, పితాని సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీషదేవి, డా.కామినేని శ్రీనివాస్, ఏపి అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఐజి జి.వి.జి.అశోక్ కుమార్,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కమీషనరు పి.ప్రశాంతి, జిల్లా కలెక్టర్ను.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ.ప్రతాప్ శివకిషోర్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఏపి భవన నిర్మాణ కార్మిక, ఇతర కార్మికుల సంక్షమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ ముఖ్యమంత్రికి పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు ఎక్స్ అఫీషియో జాయింటు కలెక్టరు వి.అభిషేక్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ, ఆర్డీఓలు యం.అచ్యుత అంబరీష్, యం.వి.రమణ, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణిశివ ప్రసాదు, జిల్లా పరిషత్ సీఈఓ యం.శ్రీహరి, ప్రభృతులు ఉన్నారు.

# పోలవరం ప్రాజెక్ట్ పనులు పరిశీలించిన సిఎం చంద్రబాబు

మొదటిపేజి తరువాయి

అనంతరం గ్యాప్ –1, గ్యాప్ 2, ఈసిఆర్ఎఫ్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్, కుడి ప్రధాన కాలువ కనెక్టువిటీస్ చేరుకొని అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌లను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైబ్రో కంప్యాక్షన్ చేరుకొని అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను చంద్రబాబు పరిశీలించి,వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిఎం వెంట జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్,రాష్ట్రమంత్రులు డా.నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారధి, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, ఏలూరు ఎంపీ పుట్టామహేష్ కుమార్, శాసన సభ్యులు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మద్దిపాటి వెంకటరాజు,పత్సమట్ల ధర్మరాజు, డా.కామినేని శ్రీనివాస్, సొంగారోషన్ కుమార్, పితాని సత్యనారాయణ, ఏలూరు రేంజి ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్. వెట్రిసెల్వి, ఎస్పీ ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ., ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఏపీ ఏఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత, ఏపికాపుకార్పొరేషన్‌చైర్మన్‌కొత్తపల్లి సుబ్బారాయుడు,ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రభృతులు ఉన్నారు.

# సూర్య వార్తకు స్పందన

## జున్నూరు కాలువలో పశువుల కళేబరాలు తొలగింపు




**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** జున్నూరు పంటకాలువలో పశువుల కళేబరాలు ఆందోళన చెందుతున్న ప్రజలు అనే శీర్షిక సూర్య దినపత్రికలో బుధవారం ప్రచురితమైంది. అనేక గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందించే ఈ కాలవలో కొప్పర్రు సమీపంలోని తాగునీటి చెరువుకు నీరు పంపి చేసే ప్రాంతంలో పశువుల కళేబరాలు, ఇతర వ్యర్థాలు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఈ విషయమై గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మ, ఎంపీటీసీ పత్తి లక్ష్మ సంపూర్ణ, ఉప సర్పంచ్ అందే కవి కుమార్, పాలకవర్గ సభ్యులు గ్రామ సభలో కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. బుధవారం సూర్య దినపత్రికలో ఫోటోతో పాటు రావటంతో అధికారులు స్పందించారు. గురువారం ఆ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్త, పశువుల కళేబరాలను తొలగించారు. దీంతో గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మన శంకర ప్రసాద్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కొయ్యలగూడెం,రూరల్ మేజర్‌న్యూస్ :** మెగా ఫాన్స్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ రామ దుర్గాథియేటర్ యాజమాన్యంతో కలిసి మెగాస్టార్ చిరంజీవి నటించినటువంటి సంక్రాంతికి విడుదల అవుతున్న మన శంకర వరప్రసాద్ క్యాలెండర్ ను మెగా అభిమానులు సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు మేడిన కన్నయ్య అధ్యక్షత వహించి కేకును కట్ చేశారు. కన్నయ్య మాట్లాడుతూ ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరారు. మరెన్నో చిత్రాలను నటిస్తూ నెంబర్ వన్ స్థానంలో వెలుగొందాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో థియేటర్ యాజమాన్యం కొండ గుప్తా, నక్క బాబి, అబ్బా దాసుల వేణు కుమార్, కుంచి మంచి శ్రీనివాస్ నాయుడు, మందపాటి రామకృష్ణ ,చవ్వ రాము, మడుతూరి శ్రీనివాస్, ఇస్మాయిల్ ,మజ్జి చిరంజీవి, కొండపాక పండు, అమ్మిరి శెట్టి దిలీప్, మోదుగు గంగాధర్ ,పడిందల సాయి కిరణ్, పైడిమల రమేష్,గున్నేపల్లిసుబ్బారావు, పాల్గొన్నారు.

# శ్రీనివాస కళ్యాణ మహెూత్సవ కరపత్రాలు ఆవిష్కరణ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు పవిత్ర ధనుర్మాసం పురస్కరించుకొని స్థానిక సూర్య కిరణ్ ఫంక్షన్ హాలు వద్దగల రాములమ్మ చెలక ప్రాంగణంలో జరగబోవు శ్రీ శ్రీనివాస కళ్యాణ మహెూత్సవాల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.కళ్యాణ మహెూత్సవం ఏర్పాట్లను గురించి పట్టణ ప్రముఖులు డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) అధ్యక్షత న కమిటీ సభ్యులు,కూటమి నాయకులు,దేవాదాయల ప్రతినిధులు,కమిటీ నిర్వాహకులు పెద్దలతో సమావేశం జరిగింది. డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి వారిచే ఈ నెల 9వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సూర్య కిరణ్ ఫంక్షన్ హాల్ ఆవరణలో శ్రీ శ్రీనివాస కళ్యాణం జరుగుతోందని తెలిపారు.ఈకార్యక్రమానికి రూ. 10లక్షల వరకు నిర్వహణకు సమకూర్చవలసి ఉందన్నారు. కల్యాణ ఏర్పాట్లను సవివరంగా తెలిపారు. సమావేశంలో పట్టణ ప్రముఖులు కొండ్రెడ్డి కిషోర్,పరిమి సత్తిపండు,రావూరి కృష్ణ,కలగర శ్రీనివాస్,కొప్పాక శ్రీనివాసరావు, పి.వి రామలక్ష్మ,పెనుమర్తి సురేష్ బాబు,మహంకాళి రామ్మోహన రావు,కొనకళ్ళ వెంకటేశ్వరరావు, ఇనగడప వీరాంజనేయులు, కొంబాడ దుర్గాప్రసాద్,పాలపర్తి శ్రీనివాస్,భవిరిశెట్టి మురళీకృష్ణ, రొంగల నాగేశ్వరరావు,మానవత త్రిపురా రమేష్,తదితరులు పలు సూచనలు చేశారు.సమావేశంలో సామాన్య సైతం స్వల్ప రుసుముతో పాల్గొనే అవకాశాన్ని కల్పించారు. కళ్యాణ మహెూత్సవానికి టిడిపి దేవస్థానం నుండి వేద పండితులు, కళ్యాణ ఉత్సవ మూర్తులు వస్తున్నారని,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అంగన్వాడి విద్యార్థులకు కిట్లు పంపిణీ



**కైకలూరు, మేజర్ న్యూస్,** స్థానిక కైకలూరు ఆటపాక లో గల అంగ న్వాడీ కేంద్రంలో వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూత్ రెడ్డి క్రాస్ ఆధ్వర్యంలో అంగన్వాడి విద్యార్థినీ విద్యార్థులకు, బుధవారం విద్యా సంబంధిత కిట్లు పంపిణీ చేసినట్లు యూత్ రెడ్ క్రాస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం హరిప్రసాద్ తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై శ్రీలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని, అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు టీచర్స్ బోధన విషయాలు ఎంతో ప్రశంసనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆటపాక సర్పంచ్ తలారి మణిమ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని తల్లిదండ్రులు వారి పిల్లలు బంగారు భవిష్యత్తు దృష్ట్యా ఈ కేంద్రాలను ఉపయోగించు కోవాలని వారి సేవలు అందరూ అభినందించాలని అన్నారు.హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యా సంబంధిత కిట్లు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల గౌరీ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూత్ క్రాస్ వారికి మా అభినందనలు,ఈ కిట్లు విద్యార్థులకు పలకలు పుస్తకాలు రంగు పెన్సిల్స్ ఎంతగానో ఉపయోగ పడతాయని వారికి ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, ఎం విజయ కుమార్, అంగన్వాడి టీచర్ కల్పన, హెల్పర్స్ మెర్సీ కాంతమ్మ,యూత్ రెడ్డి క్రాస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# హాస్పటల్‌ను తనిఖీ చేసిన విజిలెన్స్ కమిటీ సభ్యులు డా.విజయ్ కృష్ణ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానిక సాంఘిక సంక్షమ శాఖ బాలుర వసతిగృహం,వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాలను గత రాత్రి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎస్సీ బాలుర వసతి గృహంలో సిబ్బంది విద్యార్థుల పూర్తి వివరాలు ఇవ్వకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల రాకపోకల విషయంలో నియంత్రణ లేకపోవడం సరికాదన్నారు.వసతి గృహంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది సిబ్బంది ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని,వారి కదలికలను తెలియజేస్తూ ఒక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని సూచించారు. విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను విజయకృష్ణ అడిగి తెలుసుకున్నారు.

# 16 మంది గ్రేడ్- 1 వీఆర్ఓలకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు



**- గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు హర్షం**

**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 16 మంది గ్రేడ్- 1 వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్లుగా బుధవారం పదోన్నతులను కల్పించడం పట్ల రాష్ట్ర గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు ఇక్కడ హర్షం తెలిపారు. పదోన్నతులను ఏలూరు జిల్లా కలెక్టర్ కల్పించగా అందులో 10 మంది వీఆర్వోలను పశ్చిమగోదావరి జిల్లాకు కేటాయించగా పదోన్నతి పొందిన వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్లుగా, ప్లేస్మెంట్ లు ఇచ్చి నియామక పత్రాలను జాయింట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి ఇవ్వడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ పదోన్నతులు పొందిన వారికి,వారికి కావలసిన చోట పోస్టింగులు ఇవ్వడానికి కృషి చేసిన పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి కి, డిఆర్ఓ నారాయణ రెడ్డికి,ఏవో, కలెక్టరేట్ సిబ్బందికి, పశ్చిమగోదావరి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు పొందిన, రత్నరాజు,ఉమా రామలక్ష్మ, పద్మనాభం,అయినవిల్లి శ్రీనివాస్, వీరభద్ర రావు,టి శ్రీనివాసరావు, నరసింహారావు, వెంకట శ్రీనివాసరావు,ఆర్ ఎం ఎస్ లక్ష్మ కుమారి, మేరీ ఏమిలాలను ఆయన అభినందించారు.

# మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే జైలుకే : సిఐ యాదగిరి



**నరసాపురం, మేజర్ న్యూస్:** బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా లేదా ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణసిఐ బి.యాదగిరి హెచ్చరించారు. డీఎస్పీ శ్రీవేద ఆదేశాల మేరకు బుధవారం విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ యాదగిరి మాట్లాడుతూ ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై నిర్భయ చట్టం,ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, రిమాండ్‌కు తరలిస్తామన్నారు. నేరం రుజువైతే జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధిస్తారు.మహిళలు తమకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే డయల్ 100, 112లేదా సంబంధిత పోలీస్ వాట్సాప్ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. వేధింపులకు గురైనప్పుడు మౌనంగా ఉండకుండా పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు.

# జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ 'జుత్తిగ' కు శుభాకాంక్షలు



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన ఉండి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి జుత్తిగ నాగరాజు ను కలిసి పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలిపినట్టు స్థానిక మండల జనసేన పార్టీ అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్ ఇక్కడ తెలిపారు.ఆయన వెంట కూటమి నాయకులు జవ్వాది బాలాజీ, కేతా మీరయ్య, కొణిదల సత్యనారాయణ ఉన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ నాగరాజు ని జిల్లా లో గ్రంధాలయ వ్యవస్థ ను మరింత పటిష్టం చేసి, అభివృద్ధి చేయాలని కోరినట్టు ఆయన పేర్కొన్నారు.

# జర్నలిస్ట్ రాంబాబు తండ్రి తోకల రామమోహనరావు మృతి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పొలమూరు గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, సీనియర్ సైన్ బోర్డు ఆర్టిస్ట్,ఆధ్యాత్మిక పరులు తోకల రామమోహనరావు (69) స్వల్ప అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. గ్రామంలో అందరితో నిత్యం కలుపుగోరు తనంతో ఉత్సాహంగా ఉండే ఆయన మృతి పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.డిజిటల్ బోర్డులు రాక పూర్వం సైన్ బోర్డు, బ్యానర్స్,పెయింటింగ్ పనుల్లో పరిసర ప్రాంతాల్లో ఆయన మంచి పనితనంతో పేరు పొందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, మనుమలు, మనుమరాండ్రు ఉన్నారు.ఆయన పెద్ద కుమారుడు టి. రాంబాబు స్థానిక మండలంలో ఒక ప్రముఖ పత్రికలో ఛానల్, పత్రికా జర్నలిస్ట్ గా పని చేస్తున్నారు. తోకల రామ్మోహన్ రావు మృతి పట్ల పలువురు కూటమి నాయకులు, వైసీపీ నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ ప్రతినిధులు తమ సంతాపం తెలిపారు.

# భీమవరం ఎడ్వర్డ్ ట్యాంక్ నందు బోటు షికార్ ప్రారంభం





**– ప్రజలకు ఆహ్లాదాన్ని ఇచ్చే మరిన్ని ప్రాజెక్టులు : జిల్లా కలెక్టర్**

**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు బుధవారం రెండవ బోటు షికారును నేడు అద్వర్డు ట్యాంక్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు మరియు పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి వాటర్ పెడల్ బోట్ షికారు ను ప్రారంభించి,కొద్ది సమయం బోటులో షికారు చేసి కార్యక్రమానికి హాజరైన వారిని ఉత్సాహపరిచారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణంలోని బీవీ రాజు వీరమ్మ పార్క్ నందు బివి రాజు ఫౌండేషన్ సహకారంతో మొదటి బోటు షికారును నవంబర్ 1న ప్రారంభించుకోవడం జరిగిందని, రెండవ బోటు షికారును నేడు అద్వర్డు ట్యాంక్ నందు ప్రారంభించడం జరిగిందన్నారు. సంక్రాంతి పండుగకు ముందు భీమవరం పట్టణం పరిసర ప్రాంతాలకు రాష్ట్రం, దేశంలోని అనేక ప్రాంతాల నుండి ప్రజలు తరలి వస్తారని, పిల్లలకు పెద్దలకు ఆహ్లాదకరంగా ఉండేందుకు బోట్ షికార్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. భీమవరం పట్టణం జిల్లా ప్రధాన కేంద్రమైన తరువాత భవ్య భీమవరం పేరుతో దాతల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరుగు చున్నదన్నారు. ఎడ్వర్డ్ ట్యాంక్ వైపుకు ఒకప్పుడు రావడానికి ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితుల నుండి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.52 లక్షలతో జూపూడి శేఖర్,జూపూడి సంధ్య,రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రవీణ్, సభ్యులు, సహకారంతో పార్క్ అభివృద్ధి చేసి నేడు బోట్ షికారును ప్రారంభించు కోవడం జరిగిందన్నారు. బీవీ రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1.6 కోట్లతో చిల్డ్రన్ పార్క్, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు ముందుకు రావడం, శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.

ఎస్ ఆర్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం బీవీ రామకృష్ణంరాజు రోడ్డులో ఎనిమిది లక్షలతో లైటింగ్ ఏర్పాటు చేయడం, బాంబే స్వీట్ యాజమాన్యం జెపి రోడ్డు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సుందరీకరణ పనులు చేయడం జరిగిందన్నారు. తదితర ఎన్నో కార్యక్రమాలను పలువురు దాతల సహకారంతో చేపట్టి భీమవరం సుందరీకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. బోటింగ్ టైమింగ్స్, ఎంత సమయానికి ఎంత రుసుము చెల్లించాలి, తదితర వివరాలను సూచిస్తూ బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణమును అభివృద్ధి చేయడంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చొరవ చూపటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీత రామలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ .రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ ఏ.రాంబాబు, ఎంహెచ్ఓ సోమశేఖర్, మాజీ ఏఎంసి చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మెరగాని నారాయణమ్మ,స్థానిక నాయకులు మెంటే పార్థసారథి, కోళ్ల అబ్బులు, మున్సిపల్ సిబ్బంది, ఎడ్వర్డ్ ట్యాంక్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం నిమిత్తం ఐదు పుష్ కార్ట్స్ పంపిణీ చేసిన ఎంపీడీవో



**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** స్వచ్ఛందర కార్పొరేషన్ నుంచి ఉంగుటూరు మండలానికి ఐదు పుష్కార్టను (తోపుడుబళ్లను) మంజూరు అయ్యాయని ఎంపీడీవో మనోజ్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద తల్లాపురం,నీలాద్రిపురం,ఉప్పాకపాడు,కంసాలి గుంట, అప్పారావు పేట గ్రామ పంచాయతీలకు పంపిణీ చేసారు. వీటితోపాటు నాలుగు డస్ట్ బినులులను పంపిణీ చేయడం జరిగింది. ఒకటి పచ్చ రంగు డస్ట్ బిన్-ఇందులో తడి చెత్త,నీలం రంగు డస్ట్ నీలం రంగు డస్ట్ బిన్లో పొడి చెత్త,ఎరుపు రంగు డస్ట్ బిన్లో హానికరమైన వస్తువులు వేసుకొనే నిమిత్తం పైన పేర్కొన్న గ్రామపంచాయతీలకు ఇవ్వడం జరిగింది. వీటిని ఆయా గ్రామపంచాయతీలు క్లాప్ మిత్రాలు త్రాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు డిప్యూటీ ఎంపీడీవో గెడ్డం రమేష్ బాబు టి ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి నిత్యావసరాలు అందించిన వైసిపి నేత జయసరిత



**యలమంచిలి,మేజర్ న్యూస్** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వం అని వైసిపి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కర్ర జయ సరిత అన్నారు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై మంచం పై ఉన్న చించినాడ గ్రామానికి చెందిన సూర్య విలేఖరి తెన్నేటి వెంకటేశ్వరరావుకు బుధవారం కర్ర జయ సరిత నిత్యవసర సరుకులను రూ.2వేలు నగదు సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో చించినాడ గ్రామ సర్పంచ్ దంగేటి రాజమణి,వైసిపి నాయకులు దేవ రాజేష్ కుమార్, రాపాక శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.తనకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన కర్ర జయ సరితకు పాత్రికేయుడు వెంకటేశ్వరరావు,కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# 18 నెలల్లోనే రూ.1547 కోట్లతో అభివృద్ధి - సంక్షేమం

**– రాబోయే రోజుల్లో**
**మరింత అభివృద్ధికి ప్రణాళికలు**
**– ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి**



**ఇరగవరం,మేజర్న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో తణుకు నియోజకవర్గంలో రూ.1547 కోట్లు మేర అభివృద్ధి, సంక్షమాన్ని అమలు చేసినట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు.కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, దేశ ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రానికి నాలుగు స్థంభాలుగా నిలబడి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతున్నారని చెప్పారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే రాధాకృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు.తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాల పరిధిలోని 12,409 మంది ప్రభుత్వ స్కూలు విద్యార్థులు, 32,516 మంది ప్రైవేటు విద్యార్థులు మొత్తం 45,105 మంది విద్యార్థులకు రూ.67.65 కోట్లు మేర తల్లికి వందనం పేరుతో అందజేశామన్నారు.

వివిధ రోడ్లు అభివృద్ధి నిమిత్తం 87.75 కిలోమీటర్లు మేర నిర్మాణానికి రూ. 85.48 కోట్లు నిధులను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 35,396 మందికి రూ.262.10 కోట్లు అందించామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ వెల్లడించారు.

## ప్రతి ఒక్కరూ నిస్సహాయలను ఆదుకోవాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** సమాజంలో నిస్సహాయకులను ఆదుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు సమయమంత్రి రాధాకృష్ణమూర్తి అన్నారు. సంఘ సేవకుడు సినీ నిర్మాత నటుడు శ్రీ అంబికా హాస్పిటల్ అధినేత ఉక్కుర్తి దుర్గారావు జన్మదిన వేడుకలు బుధవారం జంగారెడ్డిగూడెంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా దుర్గారావు కుమారుడు లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ మెంబర్ ఉక్కుర్తి సీతారాం మనమలు కళ్యాణ్,కిషోర్ స్థానిక శ్రీ సీతా మహాలక్ష్మి సేవా సంస్థకు నిత్యవసర వస్తువులు,రగ్గులు అందజేశారు.సంస్థలో వృద్ధులకు,పేదలకు అన్నదానం చేశారు. తొలుత శ్రీ అంబికా రెస్టారెంట్ నందు దుర్గారావు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యువ నాయకుడు జెట్టి సత్యఆదిత్య శ్రీ మద్ది ఆంజనేయస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మద్దాల ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు కుటుంబ సభ్యులతో పాటు వివిధ రంగల ప్రముఖులు పెదపూడి కేశవకుమార్,కొల్లేపర నారాయణ, వాసా సత్య నారాయణ,చిన్నం రాంబాబు, సోమరాజు,వీరవల్లి సోమేశ్వర రావు,కాసగాని రామారావు, డాక్టర్ రమేష్,ఏలూరి రాము, శ్రీ సీతా మహాలక్ష్మి సేవా సంస్థ అధ్యక్షులు జయ్యవరపు శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు చేపట్టాలి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చేందుకు రైతులు వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రాజ కుమారి తెలిపారు. వ్యవసాయ అధికారి ఉషారాణి ఆధ్వర్యంలో బుధవారం పూళ్ళలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్యఅతిథిగా సహాయ సంచాలకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సహాయ సంచాలకులు మాట్లాడుతూ,రైతులు నాట్లు వేయటానికి ముందు,జింక్ లోప నివారణ చర్యలను చేపట్టాలని, సూచించారు.యూరియా వాడకం వల్ల తాత్కలికంగా ప్రయోజనం ఉన్నట్లు కనిపించి నప్పటికి దీర్ఘకాలంలో దాని వల్ల పైరుకు,భూమికి నష్టం వాటిల్లుతుందని తెలిపారు.ఈ మేరకు రైతులను చైతన్యపరిచేందుకు గ్రామాలలో ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా లాభసాటి వ్యవసాయాన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే రక్షణ : ఎస్ఐ సూర్య భగవాన్



**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని చేబ్రోలు ఎస్ఐ ఎం సూర్య భగవాన్ పేర్కొన్నారు. బుధవారం ఉంగుటూరు టోల్ గేట్ వద్ద జాతీయ రహదారి సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన రోడ్డు భద్రతా కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరుతూ వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం టోల్గేట్ సిబ్బంది ఎస్సైను సన్మానించారు.ఈ కార్యక్రమంలో హైవే అథరిటీ, టోల్ గేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెంను అభివృద్ధి పథంలో నడిపిస్తా



– ఎమ్మెల్యే బొలిశెట్టి,ఆర్డీవో భాను,స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున్ రావు

పెంటపాడు, మేజర్ న్యూస్; అభివృద్ధిలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో ఉండేవిధంగా సమగ్ర ప్రణాళికతో పనిచేస్తున్నామని, అందరూ సహకరించాలని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. పెంటపాడు మండలం, వల్లూరుపల్లి గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వల్లూరుపల్లి గ్రామంలో ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని అన్నారు. రైతులకు భరోసా కలిగించే విధంగా ప్రభుత్వ రాజముద్ర తో పాస్ బుక్ లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అవినీతి లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎక్కడైనా అవినీతి జరిగిందని తెలిస్తే వెంటనే తనకి ఫోన్ చేసి తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించారని ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలో రోడ్లు,డ్రైన్లు, తాగునీరు, విద్యుత్తు తదితర మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కతీబ్ కౌసర్ భాను, స్పెషల్ ఆఫీసర్ జీవీకే మల్లికార్జునరావు, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, కట్టుపోయిన వెంకటలక్ష్మి, వర్తనపల్లి కాశి, కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, కిలపర్తి వెంకట్రావు, దంగేటి రామారావు, వర్తనపల్లి కాశి, వాడపల్లి సుబ్బరాజు,పాలూరి వెంకటేశ్వరరావు, దత్తు ప్రసాద్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పేతిన గిరి, పసల కొండబాబు, మద్దిపాటి ధర్మేంద్ర, కోసుమర్తి రామ్ లక్ష్మణ్ బ్రదర్, కంచుమర్తి నాగేశ్వరరావు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన విప్ నాయకర్



నరసాపురం రూరల్,మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న 34 మంది లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చెక్కులను అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలోమొత్తం 16,46,171 విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా ప్రభుత్వం నిరంతరం సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు ఏవో జ్యోషిలా



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : రబీ సాగుకు అవసరమైన యూరియాను సిద్ధం చేసినట్లు మండల వ్యవసాయ అధికారి జ్యోషిలా తెలిపారు. 2025-26 రబీ సాగు కుగాను మండలంలో సుమారు 166మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు.ప్రైవేట్ వ్యాపారుల వద్ద 61 మెట్రిక్ టన్నులు,సొసైటీలు,డీసీఎంఎస్ స్టోర్‌లలో 105 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందన్నారు. ఎంఆర్పీ ధర యూరియా బస్తా రూ 266.50 మాత్రమే చెల్లించి రైతులు ఎరువును కొనుగోలు చేయాలని సూచించారు.

అదనపు ధరలకు విక్రయించినట్లు తమకు ఫిర్యాదులు అందితే విచారణ లో ఋజువు అయిన కృత్రిమ కొరత సృష్టించిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లవరం సహకార సంఘాన్ని ఆమె సందర్శించారు. అనంతరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి రైతులు ఎరువులు వాడకం పై అవగాహన కల్పించారు.ఎకరా వరి సాగుకు 158 కేజీల యూరియా,220 కేజీల సింగిల్ సూపర్ పాస్ఫేట్,40 కేజీల పొటాష్ ఎరువులను 3 దఫాలుగా వేసుకోవాలని సూచించారు. అలాగే రైతులందరూ రబీ ఈ పంట నమోదు చేసుకోవాలని , ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అని తెలియజేశారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించండి

– సిఎం చంద్రబాబుకు ఎస్టి కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి



కొయ్యలగూడెం , రూరల్ మేజర్ న్యూస్ : గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఎస్టీ కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి వివరించారు. బుధవారం పోలవరం ప్రాజెక్టు సందర్శనకు విచ్చేసినటువంటి నారా చంద్రబాబు నాయుడును కలిసి గిరిజన గ్రామాలలో రోడ్ల దుస్థితి మరి అధ్వానంగా ఉన్నాయని నూతన రోడ్ల నిర్మాణం చేపట్టి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని , పలు సమస్యలపై ఎస్టి కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి కోరారు.

# 9 నుంచి మహిళలకు ముగ్గులు పోటీలు



– 11 నుంచి జాతీయస్థాయి కబడ్డీ పోటీలు

– ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

పాలకొల్లు,మేజర్ న్యూస్: రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలు ఈనెల 9 వ తేదీ నుంచి 14వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక బి.ఆర్.ఎం. వి. మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడాస్థల ప్రాంగణంలో బుధవారం కూటమి నాయకులు, ధర్మారావు ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ముందుగా సంక్రాంతి సంబరాలు సంబంధించిన కరపత్రమును ఆవిష్కరించారు.11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జాతీయ స్థాయిలో ఎమ్మెల్యే కప్ కీర్తిశేషులు ఆడిటర్ కలిదిండి రామరాజు కబడ్డీ టోర్నమెంట్ పోటీలు రాత్రి, పగలు ఫ్లడ్ లైట్ వెలుతురులో నిర్వహించనున్నారు. మహిళల ముగ్గుల పోటీల్లో భాగంగా 9వ తేదీన ఉదయం 9 గంటలకు పాలకొల్లు పట్టణ స్థాయిలో శ్రీనివాస డీలక్స్ రోడ్ లో,10వ తేదీన ఉదయం 10 గంటలకు ఎలమంచిలి మండల స్థాయిలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో, 11వ తేదీన ఉదయం 9 గంటలకు పాలకొల్లు మండల స్థాయిలో లంకలకోడేరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంతంలో,12వ తేదీ ఉదయం 9 గంటలకు పోడూరు మండల స్థాయిలో దేవల్ల ప్రసాద్ ఇంటి వద్ద ముగ్గులు పోటీలు జరుగును. ఈ పోటీల్లోని విజేతలకు 14వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పాలకొల్లు బి.ఆర్.ఎం.వి మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా స్థలంలో పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో మహిళలకు పోటీలు జరుగుతాయి. ఈ పోటీలో విజేతలకు ప్రథమ బహుమతిగా 15వేలు విలువ గల ఎల్ఈడి టీవీ, ద్వితీయ బహుమతిగా 8వేలు విలువ చేసే చేసే రిఫ్రిజిరేటర్, తృతీయ బహుమతులుగా 5వేలు చొప్పున విలువచేసే పదిమందికి గ్రైండర్లు, నాలుగో బహుమతిగా పదిమందికి 2వేలు విలువచేసే సూట్ కేసులు, ఐదో బహుమతులుగా పదిమందికి చీరలు,ఆరో బహుమతిగా పదిమందికి స్పెషల్ గిఫ్ట్ లు అందజేస్తారని తెలిపారు.

– 11 నుంచి కబడ్డీ పోటీలు –

జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో భాగంగా 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బిఆర్ఎంవి మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడాస్థలంలో నాలుగు రోజులు పాటు రాత్రి పగలు ఫ్లడ్ లైట్ వెలుతురులో జరగనున్నాయి. పోటీలను సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా కలెక్టర్ సి నాగరాణి, జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి లు ప్రారంభిస్తారు. పురుషులు మహిళలకు వేర్వేరు విభాగాల్లో జరిగే కబడ్డీ పోటీల్లో విజేతలకు 14 లక్షల విలువ గల బహుమతులు అందజేయబడును. ఈ సమావేశంలో నాయకులు పెచ్చెట్టి వెంకట నరసింహారావు( బాబు), గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది, బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు, మామిడి శెట్టి పెద్దిరాజు, బొప్పన హరికిషోర్, పీతల శ్రీనివాస్, ముప్పిరి సత్యనారాయణ, పొట్నూరి శ్రీనివాస్ , మహమ్మద్ జానీ, జగ్గోతు రాంబాబు, మందాది అవినాష్, పినిశెట్టి శ్రీనివాస్,విన్నకోట గోపి, కోళ్ల పవన్, గుగ్గిలపు రామకృష్ణ, అన్నా బత్తుల దుర్గా భాస్కరరావు, యాతం రమేష్, ఫౌండేషన్ కన్వీనర్ రావూరి వెంకట అప్పారావు తదితరులు మాట్లాడారు.

# నిత్యవసర సరుకుల గోదాంలో దొంగతనం - రూ.2 లక్షల నష్టం



మండవల్లి /కైకలూరు, మేజర్ న్యూస్, మండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లోకముడి గ్రామంలో దొంగతన సంఘటన చోటు చేసుకుంది. వి.చైతన్యరత్న ఎంటర్ప్రైజెస్ పేరిట నిత్యవసర సరుకుల గోదాంను నిర్వహిస్తున్నారు. ఉదయం ఆయన గోదాం వద్దకు వెళ్లగా షట్టర్ వంచబడి, లాకులు తెరచి ఉండటాన్ని గమనించారు. లోపలికి ప్రవేశించి పరిశీలించగా గదికి చెందిన చెక్క తలుపులు పగలగొట్టబడి ఉండి, అందులో భద్రపరిచిన గోల్డ్ ఫ్లాక్ సిగరెట్ బాక్సులు మొత్తం 11 కనిపించలేదని గుర్తించారు. దొంగిలించిన సరుకుల విలువ సుమారు రూ.2 లక్షల వరకు ఉంటుందని బాధితుడు పోలీసులకు తెలియజేశారు. ఈ ఘటనపై చైతన్య ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గోదాంలోకి చొరబడిన దొంగలు ముందుగా షట్టర్‌ను వంచి తాళాలు తెరిచి, అనంతరం గదుల తలుపులు పగలగొట్టి సరుకులు అపహరించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని తెలిపారు. సీసీటీవీ దృశ్యాలు, పరిసర ప్రాంతాల్లోని ఆధారాలను సేకరిస్తున్నామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని మండవల్లి పోలీసులు వెల్లడించారు. గ్రామంలో వరుస దొంగతనాల నేపథ్యంలో వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పిఎసి మెంబర్‌గా 'కొట్టు' - వడ్డికి జై కొట్టిన వైసిపి అధిష్టానం





తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్; సుమారు 13 సంవత్సరాలుగా తాడేపల్లిగూడెం అసెంబ్లీ కోఆర్డినేటర్ గా కొనసాగిన మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆయనను పొలిటికల్ అడ్వైజరి కమిటీ (పిఎసి) మెంబర్‌గా నియమించినట్లు వైసిపి కేంద్ర కార్యలయం ఈ నెల 6వ తేదీ రాత్రి ప్రకటించింది. నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం (అగ్రికల్చర్) వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డి రఘురామ్ నాయుడుని నియమిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా సవిత్రు పేటలోని వడ్డి రఘురామ్ నివాసం వద్ద ఆయన అభిమానులు, నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తనను నమ్మి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జిగా నియమించి నందుకు కృతజ్ఞతలు తెలియచేసారు. జగన్మోహన్ రెడ్డి తనమీద నమ్మకం ఉంచి,తనకు ఇచ్చిన బాధ్యతను పూర్తి బాధ్యతతో స్వీకరించి తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలంగా చేసే విధంగా ప్రతీ కార్యకర్త తలెత్తుకుని తిరిగే విధంగా చేసేందుకు కృషి చేస్తానన్నారు. వైసీపీ కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి నియోజకవర్గంలో ఉన్న ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అంతా ఒక తాటిమీదకి వచ్చే విధంగా అందరిని కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

## 12 వరకు స్వామి వివేకానంద వారోత్సవాలు




నర్సాపురం, మేజర్ న్యూస్: ఈనెల 12న స్వామి వివేకానంద జన్మదినోత్సవం. వివేకానంద జన్మదినాన్ని భారత ప్రభుత్వం 1984లో నేషనల్ యూత్ డే గా ప్రకటించింది.ఈ సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పాఠశాలలు, కళాశాలలో జాతీయ సేవా పథకం విద్యార్థులకు ఈనెల 5 నుండి 12 వరకు వారోత్సవాలు నిర్వహించవలసిందిగా ఆదేశించింది. నరసాపురం మండల న్యాయవాదికార సంస్థ చైర్ పర్సన్ ఎ.వాసంతి ఆదేశాల మేరకు స్థానిక శ్రీ వై.ఎన్. కళాశాల ఆధ్వర్యంలో కళాశాల నందు గురువారం ప్రిన్సిపాల్ ఆచార్య కనకరావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ముందుగా కళాశాల నందు స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి విద్యార్థులతో 'సే ఎస్ టు లైఫ్ నో టు డ్రగు అనే నినాదంతో కళాశాల నుండి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డా.శ్రీ రామకృష్ణ,పి .జి డైరెక్టర్ చింతారావు, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ సోమేశ్వరి,యాకూబ్, సైకాలజిస్ట్ జేసు ప్రసాద్ బాబు, ప్యానెల్ లాయర్స్ ఫణికర్, నరసింహారాజు, ఆనంద్, చాముండేశ్వరి, పారా లీగల్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంటుపల్లి లో ఉచిత పశు వైద్య శిబిరం



కామవరపుకోట,మేజర్ న్యూస్ : మండలంలోని గుంటుపల్లి పంచాయితీ కంఠమనేని వారి గూడెంలో బుధవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల పునరుత్పత్తి,ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకంలో నాణ్యమైన మందులు ఈ శిబిరంలో పశువులకు ఉచితంగా అందజేశారు. సూడి కట్టని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.పశువులకు గైనకాలజికి సంబంధించిన పరీక్షలు చేసి పెద్ద పశువులు లేక దోడలకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో పశుగణ అభివృద్ధి శాఖ డాక్టర్ ఎం నాయక్,డిడి రమేష్, ఏడి లింగయ్య , పశు వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి సిబ్బందితోపాటు గుంటుపల్లి సర్పంచ్ గోరింక దాసు, ఎంపీటీసీ కంఠమనేని అంజి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 9,10 తేదీలలో బిజెపి జనతా వారధి కార్యక్రమం




చాట్రాయి, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షలు పివిఎన్ మాధవ్ ఆలోచన మేరకు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండటం కోసం బిజెపి జనతా వారధి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఏలూరు జిల్లా బిజెపి దళిత మోర్చా అధ్యక్షలు బుర్రి శ్రీకర్ తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని శ్రీకర్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని 5వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద ప్రారంభించడం జరిగిందన్నారు. ఈనెల 9,10 తేదీలలో చాట్రాయి మండల బిజెపి కార్యాలయంలో బిజెపి సీనియర్ నాయకులు గద్దం సంజీవరెడ్డి ఇంటి వద్ద, 11వ తేదీ ఆదివారం చనుబండ గ్రామంలో బుర్రి శ్రీకర్ ఇంటి వద్ద సమస్యల వినతి పత్రాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు అందజేసిన సమస్యల వినతి పత్రాలను పరిశీలన చేసి అధికారు లతో పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని,కనుక జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమస్యలను పరిష్కరించు కోవాలని శ్రీకర్ సూచించారు. మరిన్ని వివరాలకు 9912449030,8688742685 ఈ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

### ప.గో.జిల్లా డీసీసి అధ్యక్షులుగా అంకెం సీతారాం



పాలకొల్లు, మేజర్ న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా భీమవరం పట్టణానికి చెందిన అంకెం సీతారాం పేరు ప్రతిపాదన చేసినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, గోగులమండ భాస్కరరావు తెలిపారు, పాలకొల్లు నియోజకవర్గం కో-ఆర్డినేటర్,కొగ్రగింజల హరికిరణ్ హర్షం తెలిపారు.డీసీసీ ప్రెసిడెంట్ గా అంకెం సీతారాం అధర్వంలో పశ్చిమ గోదావరి జిల్లా లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం రావాలని పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు,

# సూర్య వార్తకు స్పందన



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్; తాడేపల్లిగూడెం 9వ వార్డులోని ఏలూరు వారి వీధిలో కల్వర్టు ప్రమాద స్థితిలో ఉండడాన్ని సూర్య వెలుగులోకి తీసుకురావడంతో 48 గంటల తిరగకు ముందే సమస్యను పరిష్కరించిన ఉన్నతాధికారులు.

## అయ్యప్ప దేవస్థానం చైర్మన్‌గా ముత్యాల కృష్ణ



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్; తాడేపల్లిగూడెం మండలం పడాల పరిధిలో శ్రీరాంనగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్గా ముత్యాల కృష్ణస్వామి ను ప్రకటించారు. అయ్యప్ప సేవా కార్యక్రమాలలో తనదైన ముద్రవేసిన కృష్ణస్వామి యోగ కుటుంబంలో సభ్యునిగా కొనసాగుతున్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుండి కృష్ణస్వామి అనేక పర్యాయాలు శబరిమల దేవస్థానాన్ని దర్శించారు. కొత్తవారికి అవకాశం ఇవ్వాలి అభివృద్ధికి తోడ్పడాలనే నినాదంతో గత పాలకవర్గం ఆలోచించి ముత్యాల కృష్ణకు చైర్మన్గా అవకాశం కల్పించారు. రానున్న కాలంలో తన వంతుగా శక్తివంచన లేకుండా స్వామివారి సేవకు ముందు ఉంటానని,ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరి స్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు అయ్యప్పలు గురుస్వాములు, ఆరా ఫౌండేషన్ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

### విద్యార్థులు ఏకాగ్రతతో ముందుకు సాగాలి : ఎంఈఓ 1 శ్రీనివాస్



చాట్రాయి,మేజర్ న్యూస్ : పదవ తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో ముందుకు సాగాలని మండల విద్యాశాఖ అధికారి 1 మాసగిరి శ్రీనివాస్ సూచించారు. బుధవారం స్థానిక హై స్కూలు నందు విద్యార్థులకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యామృతం లో భాగంగా మంత్రి కొలుసు పార్థసారథి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహారాన్ని విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు 100 రోజుల యాక్షన్ ప్రణాళికను అనుసరించి మంచి ఫలితాలు పొందాలని తెలిపారు. విద్యార్థులకు సమయం కలిసి వచ్చేలా అల్పాహారం ఏర్పాటు చేసిన మంత్రి పార్థసారధికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధరావత్ కృష్ణ, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ దాసరి కృష్ణ అందరికీ ఆదర్శం



**– ఉమ్మడి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు**

**ఉండి, మేజర్ న్యూస్:** అభివృద్ధిలో వాండ్రం గ్రామాన్ని పరుగులు పెట్టిస్తున్న గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు దాసరి వెంకటకృష్ణ ఆదర్శప్రాయుడని ఉమ్మడి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు, ఏఆర్ ఫిష్ ప్రొడక్ట్స్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త , లయన్స్ క్లబ్ సభ్యులు,ద్వారంపూడి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఉండి మండలం వాండ్రం గ్రామంలోని హిందూ స్మశాన వాటికలో మాతృమూర్తి దాసరి లక్ష్మ నరసమ్మ జ్ఞాపకార్థం 20 లక్షల రూపాయలు సొంత నిధులతో ఏర్పాటు చేసిన విశ్రాంతి భవనాన్ని నాగరాజు, నారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత నిధులు హెచ్చించి గ్రామంలో వివిధ కార్యక్రమాలు చేయడంతో పాటు హిందూ స్మశాన వాటికలో విశ్రాంతి భవనాన్ని ఏర్పాటు చేయడం గ్రామంలో విలేజ్ క్లినిక్ కు ఆరు లక్షల రూపాయలు నిధులు హెచ్చించడం వాండ్రం గ్రామంలో ఇల్లు కట్టుకునే పేదలకు ఒక్కో ఇంటికి 20 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని వారన్నారు. దాసరి వెంకట కృష్ణలాంటి వ్యక్తులు నేటి సమాజానికి ఎంతో అవసరమని వారు కొనియాడారు నేటి సమాజంలో ప్రతి ఒక్కరూఆయనను ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు .అనంతరం సర్పంచ్ దాసరి వెంకట కృష్ణకు సాలువా కప్పి పూల బొకే అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు ఏఎంసీ వైస్ చైర్మన్ ఎడవల్లి వెంకటేశ్వరరావు పోలిశెట్టి బ్రహ్మానందం దళిత ఐక్యవేదిక మాజీ అధ్యక్షుడు యాడంగి ఏసు, ఉప సర్పంచ్ స్వరూప శ్యామ్, సుబ్బరాజు, రెడ్డిపల్లి హర్షవర్ధన్ తదితర కూటమి నాయకులు కార్యకర్తలు వాండ్రం గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై శక్తి టీం సభ్యుల అవగాహన



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు.రవిచంద్ర ఆధ్వర్యంలో శక్తి టీం సభ్యులు శక్తి యాప్ ఉపయోగాలను గురించి పబ్లిక్ ప్రదేశాలలో మహిళా రక్షణ కొరకు శక్తి టీం సభ్యులు ఉన్నారు. అని యూనియన్ బ్యాంక్ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సత్రం పాడు లో నిర్వహించారు. శక్తి యాప్ ఒక మహిళా భద్రతకు సంబంధించిన అత్యవసర స్పందన,మొబైల్ అప్లికేషన్.

దీనిని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అభివృద్ధి చేసింది. ఇది ముఖ్యంగా మహిళలు,బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు రూపొందించబడింది అని, ఏది అయినా అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ను ఉపయోగించిన ఎడల లేదా డయల్ 112 కు సమాచారం అందించిన ఎడల. దీని ద్వారా సమీప శక్తి టీం గస్తీ బృందం తక్షణమే మీ వద్దకు చేరుకోగలదు అని మైక్ ద్వారా ప్రచారం మహిళా రక్షణపై నమ్మకమైన సాధనం ఈ యాప్ ద్వారా మహిళలు రాత్రి పూట లేదా ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు భద్రత గా భావించవచ్చు అన్నారు. హెల్ప్ లైన్ నెంబర్ లను అందుబాటులో ఉన్నట్లు112 ఉ ఎమర్జెన్సీ నెంబర్ 181 ఉ మహిళా హెల్ప్ లైన్ వంటి నెంబర్లను నేరుగా యాప్ నుండి కాల్ చేయవచ్చు. ఫ్రెండ్ ట్రాకింగ్, సేఫ్టీ షేరింగ్. మీ స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో లైవ్ లొకేషన్ ను పంచుకోవచ్చని తెలిపారు.

## ఉండి ఎంఈఓతో ఎన్టిఏ సభ్యుల భేటీ



**ఉండి,మేజర్ న్యూస్:** ఉండి మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కేత లక్ష్మనారాయణ ను నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి ఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా పిఎస్ఎన్రాజు మాట్లాడుతూ ఎంఈఓ లక్ష్మనారాయణ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు అనంతరం లక్ష్మనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ అందుబాటు లో ఉంటూ వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎన్ టి ఏ ఉండి మండల సభ్యులు గోగులమండ ఎలీషా, శ్యామ్, గుబ్బల తేజ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కేక పుట్టిస్తున్న యువ ఎమ్మెల్యే బాలరాజు

**– ప్రజా సమస్యలే ప్రధాన లక్ష్యం**

**– ఎమ్మెల్యేల ర్యాంక్‌ల్లో ముందంజ**




**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ఎమ్మెల్యేగా అనుభవం లేకపోయినా అభివృద్ధిలో దూసుకుపోతున్నారు. వయస్సులో చిన్న వారైనప్పటికీ అభివృద్ధిలో మిన్న ఆలోచనలు చేస్తున్నారు. పాలనాపరంగా నియోజకవర్గంలో మార్పులు చేర్పులు చేసి తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారు. రాజకీయ అనుభవం లేకపోయినప్పటికీ అనుకున్న దానికంటే ఎక్కువ చేసి అందరి అంచనాలను తారుమారు చేసారు. మొదట్లో ఆయనపై వేలెత్తి చూపిన వారే ఇప్పుడు ముక్కున వేలు వేసుకునేల చేసారని గుసగుసలు వినిపిస్తున్నాయి. కావాలని అల్లరి చేసిన వాళ్ల నోళ్లు మూతపడ్డాయని ఆరోపణలు వచ్చాయి. జనవాణి పేరుతో జనాల మధ్య తిరగటంతో ఎమ్మెల్యే చిర్రి మరో మెట్టు ఎక్కినట్లు ఆ నోట ఈ నోట వినబడుతున్నాయి. ఏళ్ల తరబడి చేసిన పాలకుల కంటే తక్కువ కాలంలో ఎక్కువ అభివృద్ధి చేసి తన పని తీరును మెరుగుపరుచుకున్నారని ఏజెన్సీ ప్రజానీకం చెబుతున్నారు. ఎమ్మెల్యేల ర్యాంకులు వారీగా చూస్తే ఎమ్మెల్యే చిర్రి బాలరాజు టాప్ ర్యాంకు లోనే ఉన్నాడని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం మొదలుకొని రోడ్లు,వాటర్ ట్యాంకులు, నిరుద్యోగులకు జాబ్ మేళాలు,పల్లె పల్లెకు చిర్రి అన్నా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో గుర్తింపు పొందారు. రోడ్లు పునర్నిర్మాణం చేయడంతో ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్య తీరింది. ప్రధానంగా బుట్టాయి గూడెం నుండి జంగారెడ్డిగూడెం వెళ్లే ప్రధాన రహదారికి మోక్షం కలిగింది. ఎమ్మెల్యే దూకుడుతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఏజెన్సీ ప్రాంత ప్రజల నుండి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రానున్న సంస్థగత ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిపించాలనే లక్ష్యంతో ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. చిర్రిబాలరాజు పనితీరుతో పార్టీ అధిష్టానంలో మంచి మార్కులు పడినట్లు నియోజకవర్గ ప్రజలు చెప్పుకుంటున్నారు. రానున్న రోజుల్లో పార్టీలో కీలక పదవి ఇచ్చినా ఆశ్చర్య పోవలసిన అవసరం లేదని రాజకీయ విశ్లేషకులు బహిరంగంగా చెబుతున్నారు.

## 30 ఏళ్ళు టీడీపీ కూటమి ప్రభుత్వమే

**– తపస్ విద్యాసంస్థల అధినేత దాకారపు కృష్ణ చేరికతో పార్టీ బలోపేతం**

**– చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో ప్రారంభం**

**– ఎంపీ పుట్టా మహేష్,ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య, సొంగా రోషన్ కుమార్**





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** కొత్త పాత కలయికతో గ్రూపులు లేకుండా అందరూ కలిసి పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెంకి చెందిన తపస్ విద్యాసంస్థల అధినేత దాకారపు కృష్ణ టీడీపీ పార్టీలో చేరిక కార్యక్రమం పట్టణంలోని స్థానిక సూర్య కళ్యాణ మండపంలో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ మాట్లాడుతూ దేశంలోనే ఏ పార్టీకి లేని గొప్ప క్యాడర్ తెలుగుదేశం పార్టీ సొంతమని, పార్టీనే శాశ్వతమని, పదవులు శాశ్వతం కాదన్నారు. ప్రాజెక్టులన్నీ మూలాన పడేసి, పాసు పుస్తకాలపై నాటి సీఎం బొమ్మలు వేసుకుని వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర రైతాంగానికి తీరని ద్రోహం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించి ఏ తప్పులు లేకుండా రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. పోలవరం కల వచ్చే ఏడాది జూన్ నాటికి నెరవేరుతుందని ఎంపీ స్పష్టం చేశారు. అదేవిధంగా చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు త్వరలోనే మొదలు కానున్నాయని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీచేసారని తెలిపారు. జంగారెడ్డిగూడెం – ఏలూరు రోడ్డు పనులు మొదలయ్యాయని, త్వరలోనే కొత్త హైవే కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. మంచి ప్రభుత్వాన్ని కనీసం 30 ఏళ్లు కొనసాగిస్తే రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలుస్తుందనటంలో సందేహం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రోత్సాహంతోనే జిల్లా పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించానన్నారు. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి చేరిక దాకారపు కృష్ణ కావడం సంతోషంగా ఉందన్నారు.

**– యువనేత లోకేష్ పట్ల ఆకర్షణతో పార్టీలో చేరిక –**

టీడీపీలో చేరిన తపస్య విద్యాసంస్థల అధినేత దాకరపు కృష్ణ మాట్లాడుతూ తాను వ్యాపార, సేవా రంగాల్లో ఉన్నప్పటికీ తమ కుటుంబం మొదటి నుంచీ టీడీపీలోనే ఉందన్నారు. యువనేత నారా లోకేష్ నాయకత్వం పట్ల ఆకర్షితమై పార్టీలో చేరుతున్నానన్నారు. పార్టీ సీనియర్ల సలహా సూచనల ప్రకారం నడుచుకుంటూ పార్టీ బలోపేతం కావడానికి తనవంతు కృషిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్,మండల పార్టీ అధ్యకులు మాధవరావు, జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షుడు కిశోర్, ఇతర నేతలు పాల్గొన్నారు.

## రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా బుధవారం జంగారెడ్డిగూడెం నందు రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసిన ఎంపి పుట్టా మహేష్ కుమార్,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి),చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్. ఈ కార్యక్రమంలో వివిధ హొదాలలో ఉన్న స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీలైనంత త్వరగా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం





- నదుల అనుసంధానంతో తెలంగాణకూ లబ్ధి
- పోలవరం కుడి కాల్వ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు నీరు
- ఫిబ్రవరి 15 నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి
- 12 నెలల్లో ఆర్అండ్ఆర్ పనులు పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్
- రాయలసీమ లిఫ్ట్ పేరుతో రాజకీయం సిగ్గు చేటు
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

**పోలవరం,మేజర్న్యూస్ :** పోలవరం ప్రాజెక్టును ఏదో ప్రాంతానికి పరిమితమైన ప్రాజెక్టుగా చూడకూడదని ఈ ప్రాజెక్టు తెలుగు జాతికి నెర్వ్ సెంటర్ లాంటిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు సైట్ మొత్తం పర్యటించారు.. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న టన్నెళ్లను. డయాఫ్రం వాల్, ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులను పరిశీలించారు. ప్రాజెక్టు సైటులో అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ సందర్శించారు. నిర్మాణ పనులు ఎలా జరుగుతున్నాయోననే అంశాన్ని క్షేత్ర స్థాయిలో పర్యటించిన అనంతరం ముఖ్యమంత్రి ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధికారులకు, కాంట్రాక్టు సంస్థకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో వివిధ సూచనలు చేశారు. అనుకున్న సమయానికంటే ముందుగానే పోలవరం నిర్మాణ పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.అనంతరం సీఎం చంద్రబాబు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వీలైనంత త్వరగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం. గతంలోనే డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తై ఉంటే. రూ.440 కోట్లతోనే నిర్మాణం జరిగేది. ప్రాజెక్టు కూడా త్వరితగతిన పూర్తి అయ్యేది. 2019లో ప్రభుత్వం మారాక పోలవరం ప్రాజెక్టుకు చాలా నష్టం జరిగింది. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కూడా నాటి ప్రభుత్వం దానిని గుర్తించడానికి చాలా సమయం తీసుకుంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి ఆరేడేళ్లు జాప్యం అయింది.

జాప్యం కావడం వల్ల ఖర్చులు పెరిగాయి. డయాఫ్రం వాల్ నిర్మాణానికి అదనంగా రూ.1000 కోట్ల భారం పడింది. వచ్చే ఫిబ్రవరి 15 నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేస్తాం. పోలవరం మెయిన్ డ్యాం దాదాపు పూర్తి అయింది. ఎంబాంక్‌మెంట్ పనులు ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈసీఆర్ఎఫ్ డ్యాం గ్యాప్-2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించాం. ఇక పోలవరం ప్రాజెక్టులో ప్రధాన పనులను అన్నింటినీ వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకువస్తాం. వినియోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తాం.” అని ముఖ్యమంత్రి చెప్పారు.

- పునరావాస పనులకు యాక్షన్ ప్లాన్ -‘పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులను 12 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. ఈ మేరకు యాక్షన్ ప్లాన్ పెట్టుకుని... దానికి అనుగుణంగా పనులు చేపడతారు. పునరావాసం కోసం అవసరమైన భూ సేకరణ కూడా త్వరితగతిన చేపట్టాలని సూచించాం. పోలవరం ప్రాజెక్టు కేంద్రంగా అతిపెద్ద ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ఏర్పాటు చేయబోతున్నాం. పోలవరం కుడి, ఎడమ కాలువలు... టన్నెళ్ల ద్వారా కనెక్టివిటీ పెంచుతాం. ఎడమ కాలువ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ వరకు పోలవరం నీళ్లను తీసుకెళ్తాం. విశాఖ, అనకాపల్లి జిల్లాలను సస్యశ్యామలం చేస్తాం. అలాగే పోలవరం కాలువల ద్వారా పారే గోదావరి జలాలతో దారి పొడుగునా ఉన్న మైనర్ ఇరిగేషన్, చెక్ డ్యాంలను నింపుతూ వెళ్తాం. ఇక పోలవరం కుడి కాల్వ ద్వారా గోదావరి జలాలను కొల్లేరు వరకు తీసుకెళ్లేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాం.

**- ప్రజా ప్రయోజనాలలో రాజకీయాలు తగదు -**

2014-19 మధ్య కాలంలో ఇరిగేషన్ కోసం రూ. 65 వేల కోట్లు ఖర్చు పెట్టాం... వైసీపీ కేవలం రూ. 12 వేల కోట్లు ఖర్చుపెట్టింది. రాయలసీమలో 2014-19 మధ్య కాలంలో రూ. 12 వేల కోట్లు ఖర్చుపెట్టాం... వాళ్లు కేవలం రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టారు. ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తున్నారని ప్రతిపక్షంలో ఉండగా నేను పర్యటనలు చేస్తుంటే... నన్ను నాటి ప్రభుత్వం అరెస్ట్ చేసింది. పోలవరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం నలుమూలలకు నీటిని అందించేలా ప్రణాళిక చేసుకోవచ్చు. సమర్ధ నీటి నిర్వహణతో 368 టీఎంసీల నీళ్లు రాయలసీమ రిజర్వాయర్లల్లో ఉన్నాయి... చాలా సంతోషంగా ఉంది. ఒక పంటకు నీళ్లవ్వలేని నెల్లూరు జిల్లాలో రెండు పంటలకు నీరు ఇచ్చే పరిస్థితి వచ్చింది. రెండు రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయడం సరి కాదు.

**- అబద్దాన్ని వందసార్లు చెబితే నిజమవుతుందా ? -**రాయలసీమ లిఫ్ట్‌ప్రాజెక్టుపైకొందరు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఓ అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందా.? రూ. 3825 కోట్లను రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు మంజూరు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ప్రాజక్టు పనులను ప్రారంభించారు. సరైన అనుమతులు లేకుండా పనులు ప్రారంభించారని జరిమానా కూడా పడింది. ఆ పనులను ఆపేయాలని ఎన్జీటీ ఆదేశించింది. రూ.900 కోట్లు కాంట్రాక్టరుకు చెల్లించారు. అనుమతుల్లేని ప్రాజెక్టులు మొదలు పెట్టి రూ.2500 కోట్లు చెల్లింపులు జరిపారు. విచ్చలవిడిగా, అడ్డగోలుగా పనులు చేశారు. మచ్చుమర్రి ప్రాజెక్టు ద్వారా సీమకు నీటిని తరలించే అవకాశం ఉన్నా. 34 టీఎంసీల నీటిని తరలిస్తామంటూ మరో ప్రాజెక్టు చేపట్టారు. వ్యవస్థలను ట్రాక్ లో పెట్టే చేస్తే బురద జల్లుతున్నారు. హంద్రీ-నీవా ద్వారా అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చాం.. కుప్పం వరకు నీళ్లు పారించాం. సీమలో ప్రాజెక్టులన్నింటికీ నీళ్లతో నింపాం. ఎప్పుడూ నీళ్లు చేరని బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ కూ నీళ్లను పంపించాం. నాపై బురద జల్లితే వారికే నష్టం అని అన్నారు. సీఎం చంద్రబాబు పోలవరం పర్యటనలో మంత్రులునిమ్మలరామానాయుడు,కొలుసు పార్ధసారధి, నాదెండ్ల మనోహర్,ఎంపీ పుట్టా మహేష్‌కుమార్,ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , ఇతర ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి





## - డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు

**ఉండి,మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. బుధవారం ఉండి మండలం వాంద్రం గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కూటమి నాయకులు గ్రామ ప్రజలు ఆయనకు భారీగా స్వాగతం తెలియజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం హెల్త్ క్లినిక్ లో ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ మరి కొంతమంది దాతల సహకారంతో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం శుభసూచకం అన్నారు.అనంతరం పంచాయతీ కార్యాలయం దగ్గర సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజముద్ర వేసిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు అందజేశారు పట్టాదారు పాసుపుస్తకాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారని ప్రభుత్వం పంట పొలాలను రీ సర్వే చేయించి రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి మంటలు వెలిగించి ఆయన సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. రైతులంతా సుఖసంతోషాలతో సాంప్రదాయ బద్ధంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు, తాహసిల్దార్ కావడి నాగార్జున, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో గోపాలకృష్ణ, వాంద్రం మాజీ సర్పంచ్ రెడ్డిపల్లి సత్యనారాయణ, పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకుడు దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు యాడంగి ఏసు, ఉప సర్పంచ్ ముదుండి స్వరూప శ్యామ్ తదితర నాయకులతోపాటు కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామ ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతలపూడి,లింగపాలెం మండలాలను ఏలూరు డివిజన్ లో కలపాలి

### - సిఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ వినతి



**పోలవరం /జంగారెడ్డిగూడెం. మేజర్ న్యూస్ :** చింతలపూడి, లింగపాలెం మండలాలను ఏలూరు రెవిన్యూ డివిజన్‌లో కలపాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ వినతిపత్రం సమర్పించారు.పోలవరం ప్రాజెక్ట్ పనులు పరిశీలించటానికి బుధవారం పోలవరం విచ్చేసిన సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ స్వాగతం పలికి,కలిశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. నియోజకవర్గ ప్రజలు మూడు దశాబ్దాలుగా కోరుతున్న ఆర్టీసీ డిపోను చింతలపూడిలో ఏర్పాటు చేయాలని సీఎంను కోరారు.తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న నియోజకవర్గాలకు శ్రీ శక్తి పథకం కింద మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పించాలని కూడా ఎమ్మెల్యే రోషన్ కుమార్ సీఎంను కోరారు.

# మాజీ సిఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరిన యువకాపు నేత గంగా సురేష్,సుభాష్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైస్సార్ సీపీ కార్యదర్శి జెట్టి గురునాధరావు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరావు చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయ రాజు ఆధ్వర్యంలో బుధ వారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలుసుకున్నారు. ఆయన సమక్షంలో యువ కాపు నేత, కెఎన్ టివి అధినేత గంగా సురేష్ బండారు,అణం సుభాష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.